# ట్రాప్...  ట్రాప్...

దూరి నరసింహారెడ్డి

**దివ్యది కళ్ళు చెదిరే అందం. కాలేజీ బ్యూటీ. పరువాల రెమ్మలా, బాపు గీచిన బొమ్మలా వుంటుంది. ఒకసారి చూస్తే కళ్ళు తిప్పుకోవడం ప్రవరాఖ్యుడికైనా కష్టమే.**

దివ్య మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చింది. ఒకరిద్దరు స్నేహితురాళ్ళు తప్ప ఆమెకి ఫ్రెండ్సంటూ ఎవ్వరూ లేరు. క్లాసులో తనే ఫస్ట్ అయినా సీనియర్ ఇంటర్ కాబట్టి మరి కాస్త శ్రద్ధతో చదవాలన్న ఇదితో ఇతర విషయాలు పట్టించుకునేది కాదు. ఆమెతో ఎలాగన్నా మాటలు కలపాలని వున్నా ఏం మాట్లాడాలో తెలియక, ఏం మాట్లాడితే ఏం ముంచుకు వస్తుందోనని అబ్బాయిలంతా సతమతమయ్యేవారు.

దివ్య అందాన్ని చూసి పిచ్చివాళ్ళయిన కుర్రాళ్ళలో ఆమె క్లాస్‌మేట్ అభిరామ్ ఒకడు. అతడు సకల' గుణాభిరాముడు'. సంపన్న కుటుంబం నుంచి వచ్చిన వాడు. జల్సా రాయుడు. కాసనోవా లాంటి విలాస, విశృంఖల జీవితం గడపడం, జాయ్ అండ్ ఎంజాయ్, 'యూజ్ అండ్ త్రో' అతడి ఫిలాసఫీ. వయసుకు మించిన అనుభవాల కోసం తహ తహలాడే మనస్సతనిది.తనంటే అమ్మాయిలంతా పడి చస్తారని, తను కన్ను గీటితే చాలు వచ్చి వాలిపోతారని అతడి నమ్మకం.

కాని దివ్యవిషయమే అతనికి అంతుబట్టడం లేదు. కనీసం తనకేసి చూడదు. రెండు మూడు సార్లు మాట్లాడాలని ప్రయత్నించినా తనకు అవకాశం ఇవ్వలేదు. ప్రేమలు, గీమలు లాంటి సెంటిమెంట్స్ అభికి లేనేలేవ్. లైబ్రరీలో, క్యాంటీన్‌లో ఎప్పుడు మాట్లాడాలని యత్నించినా, చూపులు కలపాలని చూసినా ఆమె అవకాశమివ్వడం లేదు. ఆమె నిర్లక్ష్యం, పట్టించుకోనితనం అభిరామ్‌లో పట్టుదల పెంచాయి. కాంక్ష తప్ప ఏ ఆకాంక్షా లేని అభిరామ్ ఏకైక ధ్యేయం ఇప్పుడు ఒక్కటే. అది దివ్యను ఎలాగైనా లొంగదీసుకోవడం. అనుభవించడం. రాజుకున్న కోర్కె అతనిలో కొలిమిలా మండుతోంది.

** ** ** ** ** **

నాలుగు పెగ్గులు పూర్తయినా 'షివాస్ రీగల్' అభిరామ్‌ని కైపెక్కించలేకపోతోంది. దివ్య మత్తులో వున్న అతనికి విస్కీ కిక్కునివ్వడం లేదు. 'దివ్యా'ను భూతికే శరీరం తహతహలాడుతోంది. డన్‌హిల్స్ సిగరెట్ ముట్టించి గట్టిగా దమ్ము లాగి రింగులు రింగులుగా పొగ వదులుతూ ఆలోచిస్తున్నాడు, ఎలాంటి ప్లాన్ వేస్తే దివ్య తన లైన్లోకొస్తుందోనని. ఎంతో ముఖ్యమైన విషయం గురించి ఆలోచించి నిర్ణయం తీసుకునేటప్పుడో తప్ప అతడిలా సింగిల్ సిట్టింగ్ వేయడు. స్నేహితులని కూడా రానివ్వడు. వేలు చురుక్కుమవడంతో ఇహలోకంలోకి వచ్చి సిగరెట్ బట్‌ను యాష్‌ట్రేలో కుక్కాడు. ఆలోచిస్తున్నాడు.

ఐదో పెగ్ ఫిక్స్ చేశాక అమాంతంగా అతడి బుర్రలో అయిడియా ఒకటి ఫ్లాషయింది.

అంతే! ఇక ఆ దారొక్కటే మిగిలింది. అలా చేస్తే తప్ప ఆమెను అనుభవించడం తన తరంకాదు. మంచి మాటలు చెప్పి లొంగదీసుకోవాలంటే మాటలకు అవకాశం ఇవ్వదు. పొడిగా రెండు మాటలు మాట్లాడి వెడుతుంది. చూపులు కలపడానికి ససేమిరా ఛాన్సివ్వదు. మరెలా దారికి తెచ్చుకోవడం? అంతే. అదే కరెక్టు. మరో మార్గం లేదు.

ఛ!ఆ హారిక ఒకతి. ఎప్పుడూ దివ్య పక్కనే వుంటుంది, తనెప్పుడు దివ్యతో మాట్లాడాలని చూసినా పానకంలో పుడకలా. తన పథకంలో హారిక పేరునే ఉపయోగించుకోవాలి. అప్పుడు కాని తన కసి తీరదు. తన పథకంలో ఆమె ఉపయోగపడుతుంది. కాని ఆమెకు ఈ విషయం తెలియదు.

వికృతపు నవ్వుతో అతడి ముఖం విచ్చుకుంది. తన ఐడియాకు తనే మురిసిపోయాడు. నవ్వు తెరలు తెరలుగా పైశాచికంగా వస్తోంది. బాగా నవ్వుతున్నాడు. పిచ్చిగా నవ్వుతున్నాడు. వెర్రిగా నవ్వుతున్నాడు. తన ప్లాన్ అంతటి గొప్పదన్న కాన్ఫిడెన్స్‌తో మరీమరీ నవ్వుతున్నాడు. గెస్ట్‌హౌస్ బాయ్ తెచ్చిన భోజనం అలానే వుండిపోయింది. నవ్వీ, నవ్వీ బెడ్‌పై వాలి నిద్రలోకి జారిపోయాడు.

** ** ** ** ** ** **

ఆ క్లాస్‌లో అమ్మాయిలైనా, అబ్బాయిలైనా ఎవరి బర్త్‌డే అయినా వస్తే టీపార్టీ చేసుకోవడం ఆనవాయితీ. ఇంకా సంపన్నుల పిల్లలైతే స్టార్ హోటల్‌లో పార్టీ ఇవ్వడం రివాజు.

అయితే దివ్య ఎవరితోనూ కలిసేది కాదు. రిజర్వ్‌డ్ టైప్. తన ఫ్రెండ్ హారికతో, మరో ఇద్దరితో మాట్లాడేది. ఏ పార్టీకీ వెళ్ళదు. బర్త్‌డే చేసుకునే క్లాస్‌మేట్స్ దివ్యను తీసుకెళ్ళాలని విశ్వప్రయత్నాలు చేసి విఫలమయ్యేవాళ్ళు. సున్నితంగా ఏదో చెప్పి ఎప్పటికప్పుడు తప్పించుకునేది దివ్య. మధ్యతరగతి నేర్పిన అణకువ, భయభక్తులతో ఆమె కాలేజీకి




హారిక దగ్గరకు వెళ్ళేది. ఆరోజు కాలేజీ లేదు. క్లాస్ పుస్తకం చదువుతూ, చదువుల ఆలోచనలతో అలసిన ఆమె కళ్ళు బరువెక్కి మూత పడుతున్నాయి. చేతిలో పుస్తకం జారిపోయింది. ఎవరో నీళ్ళు చల్లినట్టు అనిపించడంతో ఉలిక్కిపడి లేచింది.

బయట వర్షం కురుస్తోంది. కిటికీ వేసింది. కిటికీ అద్దాల్లోంచి వర్షాన్ని వీక్షించడం ఆమెకు ఎంతో ఇష్టం. వర్షం తగ్గింది. ఫోన్ మోగింది. ఇంట్లో ఎవ్వరూలేరు. డాడీ ఆఫీసుకి వెళ్ళారు. మమ్మీ చుట్టాలెవరికో బాగాలేదంటే ఆస్పత్రికి వెళ్ళింది పరామర్శించి రావడానికి. ఇంతలో ఫోన్ మోగింది.

'హలో!'

"హలో దివ్యా! నేను అభిరామ్‌ని, ఇవాళ నా బర్త్‌డే."

"మెనీ, మెనీ హేపీ రిటర్న్స్ ఆఫ్ ది డే!"



# క్లాస్‌మేట్ మోసం

"థ్యాంక్యూ!"

"థ్యాంక్స్ చెబితే చాలదు. ఇంకొంచెం సేపట్లో బ్లూమూన్‌లో పార్టీ. డిన్నర్ కూడా అక్కడే. నువ్వు తప్పకుండా రావాలి. సర్ప్రైజ్ చేద్దామని ఇప్పుడు పిలుస్తున్నాను. ఇప్పుడు నేను హోటల్ నుంచే మాట్లాడుతున్నాను".

"సారీ! అభిరామ్. నేను రాలేను ఇంట్లో ఎవ్వరూ లేరు. చాలా పని కూడా వుంది. నన్ను ఎక్స్‌క్యూజ్ చేయి"

"నో సారీ! నో ఎక్స్‌క్యూజెస్! నువ్వు తప్పకుండా రావాలి. మన క్లాస్‌మేట్స్ అంతా వచ్చారు. ఇదిగో నీ క్లోజ్‌ఫ్రెండ్ హారిక మాట్లాడుతుంది' అంటూ అభిరామ్ గొంతు మార్చి అచ్చం హారికలానే మాట్లాడాడు.

"ముందు చెప్పకుండా ఇంత హఠాత్తుగా పార్టీ ఏమిటే! అయినా నేనిలాంటి వాటికి రాను గదా! నీకు తెలియదా?" దివ్య గొంతులో మందలింపుతో కూడిన నిష్ఠూరం.

"ఏం చేయనే! నేను చెబితే రాదు దివ్య. ఎలాగైనా నీవే ఒప్పించాలని అభి పట్టుపట్టాడు. అంతా వచ్చారు. ఒక్కసారి వస్తే ఏం పోయింది? బర్త్‌డే రోజైనా అతణ్ణి సంతోషంగా వుంచాలన్న ఇదితో ఒప్పుకున్నాను. నీవు కూడా రా!"

బాగా ఆలోచించిన మీదట పార్టీకి వెళ్ళడానికి నిశ్చయించుకుంది దివ్య.

"ఒకే! ఒకే! ఎన్ని గంటలకు రావాలి?"

ఫోన్లో స్వరం మారింది. "ఇప్పుడే రావాలి దివ్యా. నీవు వచ్చిన వెంటనే పార్టీ మొదలవుతుంది" అభిరామ్ గొంతు ప్రాధేయపూర్వకంగా వుం(అం)ది.

అప్పుడే హాల్లోకి అడుగుబెట్టిన దివ్య వాళ్ళమ్మ "ఎక్కడికే ఇప్పుడు బయలుదేరావు?" అని అడిగింది. ఎక్కడికీ లేదమ్మా. మా ఫ్రెండ్ బర్త్‌డే పార్టీకి వెళుతున్నాను. పార్టీ అయిన వెంటనే వచ్చేస్తాను' అంటూ మరో మాటకు అవకాశమివ్వకుండా కారిడార్‌లోకి వచ్చి సన్నీని స్టార్ట్ చేసి రివ్వున దూసుకెళ్ళింది.

** ** ** ** ** **

రిసెప్షన్ దగ్గరే ఎదురయ్యాడు అభిరామ్.

"సారీ అభిరామ్! నాకోసమే మీరంతా వెయిట్ చేస్తున్నారనుకుంటాను. లేట్ అయ్యాపా?" అంటూ అతని చేతిలో బొకే వుంచింది.

"ఫర్వాలేదు".

"ఏరీ మనవాళ్ళంతా ఎక్కడ?"

"థర్డ్ ఫ్లోర్‌లో రూం నంబర్ 303లో వున్నారు పద". అంటూ తీసుకెళ్ళాడు. డోర్ ఓపెన్ చేశాడు. రూమ్‌ఫ్రెష్నర్ ఘుమాయించి కొడుతూంది. లోపలికి అడుగుపెట్టిన ఆమెకు టీపాయ్ మీద ఒక్క కేక్ మినహా ఎవరూ కన్పించలేదు.

"ఇదేంటి అభిరామ్! ఎవ్వరూ ..."అని వెనక్కి తిరిగి వాక్యం పూర్తి చేయబోతుండగానే అభిరామ్ డోర్‌కి బోల్ట్ పెడుతూ కన్పించాడు. అహ్హ!అహ్హ! అహ్హ!అతడి మొహం మరోసారి విచ్చుకుంది. వికృతంగా నవ్వుతూ "నేనే నీ ఫ్రెండ్ హారికలా గొంతు మార్చి మాట్లాడాను. లేకపోతే నీవొస్తావా? నా కలల రాణీ? నిన్ను నా దగ్గరకు రప్పించుకునే టప్పటికి తాతలు దిగొచ్చారనుకో! రా ఇంకెందుకు ఆలస్యం. బర్త్‌డే డ్రెస్‌లో నిన్ను చూడాలని వుంది! అందుకు నాబర్త్‌డే నాడు ముహూర్తం ఎంచుకున్నాను. రా! ఇంకెందుకు ఆలస్యం. ఈ ఒక్కసారి సుఖపెట్టు. సారీ! నీవూ సుఖపడు" అంటూ ఆమె చేయిని పట్టుకుని బలంగా ముందుకు లాగాడు. ఆమెను వివస్త్రను చేస్తున్నాడు. అతడి పశుబలం ముందు ఆమె ఓడిపోతోంది. ఒళ్ళు క్రమంగా తెలివి తప్పతోంది. బలహీన క్షణాల్లో అతడికి సహకరించడం మొదలుపెట్టింది. అతడు విజయగర్వంతో వికటాట్టహాసం చేశాడు. ఏడుస్తూ ఆమె వెళ్ళిపోయింది.

** ** ** ** ** ** **

మరి కొన్నాళ్ళకు చూస్తే....

జరిగిన మోసం తెలిసినా అభిరామ్ నాన్న లాంటి కోటీశ్వరుడితో, బడా పారిశ్రామికవేత్తతో తలపడలేని దివ్య నాన్నగారికి ట్రాన్స్‌ఫర్ అయింది. దివ్య ఆ కాలేజీ నుంచి టీసీ తీసుకుని హైదరాబాద్ వెళ్ళింది తండ్రితో కలసి. అభిరామ్ మాత్రం దివ్య వెళ్ళిపోయింతర్వాత కూడా కాలేజీకి వెళుతున్నాడు మరో అమ్మాయిని ట్రాప్ చేయడానికి.